రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ‘సమిఅల్లాహు లిమన్ హమిద’ అని పలికినప్పుడు, మాలో ఎవ్వరూ కూడా తమ నడుమును వంచేవారు కాదు, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సజ్దా లోకి పూర్తిగా వెళ్ళేంత వరకు. ఆ తర్వాత మేము ఆయన వెంబడి సజ్దా చేసేవారము

అబ్దుల్లాహ్ ఇబ్న్ యజీద్ అల్-ఖత్మీ ఉల్లేఖన: బరా, అతను అసత్యవాది కాదు నాకు దీనిని ఉల్లేఖించి, ఇలా అన్నారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ‘సమిఅల్లాహు లిమన్ హమిద’ అని పలికినప్పుడు, మాలో ఎవ్వరూ కూడా తమ నడుమును వంచేవారు కాదు, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సజ్దా లోకి పూర్తిగా వెళ్ళేంత వరకు. ఆ తర్వాత మేము ఆయన వెంబడి సజ్దా చేసేవారము. [ప్రామాణికమైన హదీథు] [అల్ బుఖారీ మరియు ముస్లిం నమోదు చేసినారు]

సత్యవంతుడైన బర్రా బిన్ ఆజిబ్ రదియల్లాహు అన్హు ఉల్లేఖిస్తున్నారు, ప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లమ్ రుకూ నుండి తల పైకి లేపి ‘సమియల్లాహు లిమన్ హమిద’ పలికిన తరువాత, ఆయన వెనుక ఉన్నవారు (రుకూ నుండి లేచి నిలబడి) అలాగే నిలబడే వారు; వారిలో ఎవ్వరూ కూడా సజ్దా కోసం వెంటనే వంగేవారు కాదు, కానీ ప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లమ్ తన నుదుటిని నేలపై పెట్టిన తర్వాతనే (సజ్దా లోకి పూర్తిగా వెళ్ళన తర్వాతనే) వారు కూడా ఆయన వెనుక సజ్దా చేసేవారు.

https://sunnah.global/hadeeth/te/show/6097